సూర్యోదయ వార్త

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 24 | బుధవారం14.10. 2026 | పేజీలు :4 | వెల: 2

దేశంలోని జర్నలిస్టులకు, మహిళలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి



హైదరాబాద్ సూర్యోదయ వార్త

స్త్రీశక్తిని, అమ్మవారిని ఆరాధిస్తూ దేశమంతా నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్న సమయంలో.. మూడు నెలల గర్భిణి అయిన ఓ మహిళా జర్నలిస్టుపై రాహుల్ గాంధీ అందరూ చూస్తుండగానే దాడి చేశారు.

ఆస్పత్రి నుంచి ఆ జర్నలిస్టు తనకు ఎదురైన చేదు అనుభవాన్ని వివరిస్తుంటే.. రాహుల్ గాంధీ, ఆయన బృందం ఎంత అమానవీయంగా వ్యవహరించారో అర్థమవుతోంది. ఆమె గొంతు వినిపించకుండా నినాదాలు చేస్తూ.. ఆమె ఆవేదనను కూడా అణచివేసేందుకు ప్రయత్నించారు.

రాహుల్ గాంధీ చర్యల కారణంగా కడుపులో స్వల్ప నొప్పి రావడంతో.. మహిళా జర్నలిస్టు రిచాను ఆస్పత్రికి తీసుకెళ్లాల్సి వచ్చింది. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత హోదాలో ఉంటూ గూండాలా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి దుర్మార్గమైన ప్రవర్తనకు దేశంలోని జర్నలిస్టులందరికీ, మహిళలందరికీ ఆయన క్షమాపణ చెప్పాలి.

డీఎస్సీ-2008 అభ్యర్థులకు హైకోర్టు షాక్

మూడు పిటిషన్లు కొట్టివేత

జీవో నంబర్ 28 సవరణపై అభ్యంతరాలు

2008 నాటి నియామకాల నిబంధనలపై విచారణ

పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చిన ధర్మాసనం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన డీఎస్సీ 2008 ఉపాధ్యాయ నియామకాల వివాదానికి సంబంధించి తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రభుత్వ జీవో నంబర్ 28.. నియామక నిబంధనల్లో చేసిన మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన 3 రిట్ పిటిషన్లను ధర్మాసనం కొట్టివేసింది. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత నిబంధనల్లో మార్పులు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. సుదీర్ఘ విచారణ అనంతరం ఈ నిర్ణయం వెలువడింది. దీంతో డీఎస్సీ-2008 నియామకాలకు సంబంధించిన న్యాయ వివాదంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది.

హైదరాబాద్ సూర్యోదయ వార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన డీఎస్సీ 2008 ఉపాధ్యాయ నియామకాల వివాదానికి సంబంధించి తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రభుత్వ జీవో నంబర్ 28.. నియామక నిబంధనల్లో చేసిన మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన 3రిట్ పిటిషన్లను ధర్మాసనం కొట్టివేసింది. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత నిబంధనల్లో మార్పులు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. సుదీర్ఘ విచారణ అనంతరం ఈ నిర్ణయం వెలువడింది. దీంతో డీఎస్సీ-2008 నియామకాలకు సంబంధించిన న్యాయ వివాదంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2008 డిసెంబర్‌లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 52,655 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా..

- మిగతా 2 లో..



తెలంగాణ రహదారులకు కేంద్రం పచ్చజెండా!

ఎల్బీనగర్-హయత్‌నగర్ రెండంతస్తుల ఎలివేటెడ్ కారిడార్‌కు ఆమోదం

జనవరిలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు

ఐదు రోప్‌వేలు, మూడు రైల్వే పైవంతెనలకు గ్రీన్‌సిగ్నల్

కేంద్ర మంత్రి గడ్కరీతో కోమటిరెడ్డి భేటీ.. పలు ప్రాజెక్టులపై కీలక చర్చ

హైదరాబాద్ సూర్యోదయ వార్త

తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్రం పచ్చజెండా ఊపింది. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు.మంగళవారం ఢిల్లీలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆయనతో సమావేశమై పలు ప్రతిపాదనలపై చర్చించారు. ఎల్బీనగర్-హయత్‌నగర్ రెండంతస్తుల ఎలివేటెడ్ కారిడార్‌ను వార్షిక ప్రణాళికలో చేర్చేందుకు గడ్కరీ అంగీకరించారు. ఈ మార్గంలోని 54 కాలనాల్లో నివసిస్తున్న పది లక్షల మందికి ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గనున్నాయని మంత్రి వివరించారు.

హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి-65ను 6ం2 వరుసలుగా విస్తరించేందుకు నవంబర్‌లో టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి, 2027 జనవరిలో పనులు ప్రారంభిస్తామని గడ్కరీ హామీ ఇచ్చారు. కృష్ణా నదిపై సోమశిల-సంగమేశ్వరం మధ్య నిర్మించనున్న తీగల వంతెన శంకుస్థాపనకు అంగీకరించారు. దీని నిర్మాణంతో తిరుపతికి 80 కిలోమీటర్ల దూరం, మూడు గంటల ప్రయాణ సమయం తగ్గనుంది. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి-765పై

- మిగతా 2 లో..

సింగరేణి కార్మికులకు దసరా కానుక

- ఒక్కో పర్మినెంట్ ఉద్యోగికి రూ.1,53,912 లాభాల వాటా
- 29,717 మంది కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్
- 15 రోజుల్లో పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాల సమస్యల పరిష్కారం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ సూర్యోదయ వార్త

సింగరేణి కార్మికులకు దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. సంస్థలో పనిచేస్తున్న 38,737 మంది పర్మినెంట్ ఉద్యోగులకు ఒక్కొక్కరికి సగటున రూ.1,53,912 చొప్పున లాభాల వాటా అందించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. అలాగే 29,717 మంది కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున బోనస్ చెల్లించనున్నట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సింగరేణి ఈ ఏడాది ఆర్జించిన రూ.1,754 కోట్ల నికర లాభాల్లో 34 శాతం వాటాగా సుమారు రూ.596 కోట్లను కార్మికులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

కార్మికుల సమస్యలకు త్వరలో పరిష్కారం

ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 డిపెండెంట్ ఉద్యోగాల ఉత్తర్వులను 15 రోజుల్లో జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని భట్టి విక్రమార్క తెలిపారు. కార్మికుల మారుపేర్ల సమస్యలను మానవీయ దృక్పథంతో పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు ఏరియా ఆసుపత్రుల్లోనే వైద్య బోర్డులు నిర్వహించేలా ఆదేశించినట్లు పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని, అర్హులకు ఇళ్ల స్థలాలు అందించే ప్రక్రియను వేగవంతం చేస్తామని చెప్పారు. సింగరేణి ఆసుపత్రులను ఆధునికీకరించి మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామన్నారు. కార్మికుల భద్రత, కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని స్పష్టం చేశారు.

కొత్త బొగ్గు బ్లాక్‌లపై దృష్టి

సింగరేణి లాభాలు తగ్గడానికి గత పదేళ్లలో కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమవడం కూడా కారణమని భట్టి విక్రమార్క విమర్శించారు. సంస్థను బలోపేతం చేసేందుకు కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనతోపాటు మార్కెట్‌కు అనుగుణంగా బొగ్గు ధరల సర్దుబాటు, విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన బకాయిల వసూలుపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ పోరుబాట హాస్యాస్పదం: శ్రీధర్‌బాబు

సింగరేణిని పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు సమస్యలను పట్టించుకోని నాయకులు ఇప్పుడు పోరుబాట పేరుతో ఆందోళనలకు పిలుపునివ్వడం హాస్యాస్పదమన్నారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఓటు నమోదుకు మరో ఛాన్స్

హైదరాబాద్ సూర్యోదయ వార్త

- సీఈవో సుదర్శన్ రెడ్డి కీలక ప్రకటన
- నోటీసుల పంపిణీ ఇంకా పూర్తి కావాల్సి ఉంది
- అర్హులైన వారందరి పేర్లను వచ్చే నవంబర్ 9న విడుదల

తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా సవరణ కోసం ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా అర్హత సాధించిన వారు, ముసాయిదా జాబితాలో పేర్లు లేని వారి కోసం ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేస్తున్నట్లుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈనెల 15, 16 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ల నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లుగా పేర్కొన్నారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు ఈ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకుని ఫారమ్-6

- మిగతా 2 లో..



చినిగిపోని.. తడిసినా చెడిపోని మీ సేవ సర్టిఫికెట్లు

- 15 అత్యాధునిక భద్రతా ఫీచర్లతో కొత్త పేపర్
- ఏళ్ల తరబడి భద్రంగా దాచుకునేలా ప్రత్యేక తయారీ
- మీసేవలో జారీ చేసే సర్టిఫికెట్లకు ఇక లామినేషన్ పని లేదు
- ప్రజాభవన్‌లో ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు



గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత

- హ్యామ్ రోడ్ల పనులు వేగవంతం చేయాలి
- నాణ్యతలో రాజీ పడొద్దు
- ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు

'రైతు డిస్కమ్ పేరుతో ఉచిత విద్యుత్‌కు ఎసరు పెట్టే కుట్ర'

- రైతు డిస్కమ్ ఏర్పాటు జీవోను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం
- రైతన్నకు ఉరి వేసే కాంగ్రెస్ కుట్రలను బీఆర్ఎస్ సహించదు
- రైతు డిస్కం జీవోను తక్షణం ఉపసంహరించుకోవాలి
- మాజీ మంత్రి బిఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు



హైదరాబాద్: రైతు డిస్కమ్ ఏర్పాటు జీవోను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు స్పష్టం చేశారు. రైతు డిస్కమ్ ఏర్పాటు చేస్తూ జీవో17 జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, దుర్మార్గ వైఖరికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఉచిత విద్యుత్ సరఫరాకు పాతరేసి, రైతు మెడకు ఉరేసేందుకేనా ఈ కుట్ర? అని ప్రశ్నించారు హరీష్. వ్యవసాయానికి, గృహాలకు, పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు రైతు డిస్కమ్ పేరుతో మరో డ్రామాకు తెరతీయడం సిగ్గుచేటన్నారు.

'రైతు డిస్కమ్ ఏర్పాటు వల్ల రైతులకు ఒరిగే ప్రయోజనం ఏమిటి? రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఈ నిర్ణయం ఎలా దోహదపడుతుందో చెప్పకుండా మొండిగా వ్యవహరించడం దుర్మార్గం. సర్కార్ నిర్వాకంతో మరింత ఇబ్బందుల్లో అన్నదాత. ఇప్పటికే ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే దిక్కు లేదు..రేపు రైతు డిస్కంతో మరింత ఇబ్బందులు తలెత్తే పరిస్థితి. ఉచిత విద్యుత్ పై చేతులెత్తేసేందుకే సర్కార్ కొత్త ఎత్తుగడ. ?పంటలు ఎండి రైతు కన్నీరు పెడుతుంటే.. డిస్కంల పేరిట రేవంత్ సర్కార్ రాజకీయ చదరంగం ఆడుతున్నది. జీవో ప్రకారం కొత్త డిస్కమ్ పరిధిలోకి 30,60,861 వ్యవసాయ కనెక్షన్లు, 512 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు, నవీజొహాదీ, మిషన్ భగీరథ.. మొత్తంగా 30,62,853 కనెక్షన్లు రైతు డిస్కం కి బదిలీ చేశారు. ఇంత భారీ వ్యవస్థ నిర్వహణ కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా సాధ్యం అవుతుంది?' అని ప్రశ్నించారు.'కేవలం 25శాతం థర్మల్ పవర్ అలకేషన్‌తో రైతులకు సాగు, ప్రజలకు తాగు నీళ్లకు అవసరం అయ్యే భారీ విద్యుత్ వ్యవస్థ ఎలా నడుస్తుంది?, 6,15,651 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు, 2.51 లక్షల సర్క్యూట్ కిలోమీటర్ల వ్యవసాయ ఎల్‌టీ లైన్లు.. వీటి నిర్వహణకు సరిపడా సిబ్బంది లేకపోతే రైతుల కష్టాలకు ఎవరు బాధ్యత వహిస్తారు?, రాష్ట్ర విద్యుత్ కేటాయింపుల్లో ఇప్పటికీ 53.28 శాతం థర్మల్ విద్యుత్తే ఉంది. సౌర విద్యుత్తు వాటా 35.31 శాతం మాత్రమే.కొత్త సంస్థ ఏర్పాటుతో అదనపు పరిపాలనా ఖర్చులు ఎంత? ఆ ఖర్చులను ఎవరు భరిస్తారు? ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల బదిలీపై పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం ఎందుకు చేయలేదు?, రైతుల పేరుతో డిస్కమ్ ఏర్పాటు చేయడం గొప్ప కాదు.. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం ముఖ్యం.

పీఎంయూ టెండర్లను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలి

- పాత పద్ధతిలోనే స్థానిక వెండర్ల ద్వారా ప్రభుత్వ హాస్టళ్లకు సరుకులు సరఫరా చేయాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్
- ప్రభుత్వ పెద్దల కమీషన్ల కోసం బ్లాక్‌లిస్ట్ సంస్థకు టెండర్ కట్టబెట్టడం దుర్మార్గం

2



తుడుందెబ్బ నేతల వ్యాఖ్యలను ఖండించిన చాద మల్లయ్య...



మంగపేట, అక్టోబర్ 13:(సూర్యోదయ వార్త)

– ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) అధ్యక్షులు చేసిన వ్యాఖ్యలను చాద మల్లయ్య తీవ్రంగా ఖండించారు. ఆదివారం రోజున తాను ఏర్పాటు చేసిన ఆదివాసి నాయకపోడు సేవా సంఘం సమావేశంలో తనపై దాడి జరిపిన వ్యక్తి యొక్క పేరుగానీ, కులం కానీ, సంఘం కానీ, ఊరు కానీ తాను ప్రస్తావించలేదని ఆయన స్పష్టం చేశారు. అలాంటప్పుడు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ అధ్యక్షులు పూనెం ప్రశాంత్, నల్లెబోయిన లక్ష్మణ్, కబ్బాక లక్ష్మణ్, పొడెం నాగేశ్వరరావు, ఎట్టి సదయ్య, ఈసల భాగ్యరాజ్, కమరం లక్ష్మీపతి, బలయ్య, నాగేశ్వరరావు చొరవ తీసుకొని తనపై జరిగిన దాడి అసత్యపు ఆరోపణ అని ఎలా అంటారని మల్లయ్య ప్రశ్నించారు. తన దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయని ఆయన మండిపడ్డారు. 'గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు' వారి వ్యాఖ్యలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం రెండు సంఘాల మధ్య వైరాన్ని సృష్టిస్తున్నాననే ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని, అలాంటి ఉద్దేశం ఉంటే ఆదివాసి నాయకపోడు సేవా సంఘం సమావేశంలోనే దాడి చేసిన వ్యక్తి పూర్తి వివరాలు బయటపెట్టేవాడినని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ మధ్యాహ్నం 3:25 నిమిషాలకు తనకు ఎవరు ఫోన్ చేశారో, సాయంత్రం 4:30 నిమిషాల ప్రాంతంలో తనను ఎవరు కారు ఎక్కించుకుని తీసుకువెళ్లారో, ఏ ఉద్దేశంతో, ఎక్కడకి, ఎందుకు తీసుకువెళ్లారో, దాడి వెనుక ఎవరు ఉన్నారో అనే అంశాలు అతి త్వరలోనే ఆధారాలతో బయటపడతాయని హెచ్చరించారు. పార్టీ మీద ఉన్న అభిమానంతోనే ఇంతవరకు తనపై దాడి చేసిన వ్యక్తుల పేర్లు బయటపెట్టలేదని, తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని తెలిపారు. పదవులు పెరిగే కొద్దీ జ్ఞానం, ఓర్పు, సహనం, సమానత్వం, ఐక్యత పెరగాలి కానీ కుల వివక్ష, దాడి చేయడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మంగపేట మండల అధ్యక్షులు చాద శేఖర్, సంఘం నాయకులు పోలం తిరుపతి, బోడ్డు సుధాకర్, చాద హరిబాబు, బోడ్డు కృష్ణ, పెద్దల దేవేందర్, రెడ్డి కిరణ్, చాద వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

సద్దుల బతుకమ్మ నిమజ్జన ఘాట్ల ఏర్పాట్లకు స్థల పరిశీలన..

- ఆడపడుచుల సౌకర్యాలే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత--సీతక్క లక్ష్యం..
- మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు



మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్. 13(సూర్యోదయ వార్త)

– ములుగు జిల్లా మంగపేట మండలంలోని చెరుపల్లి,తిమ్మంపేట గ్రామాల్లో సద్దుల బతుకమ్మ నిమజ్జన ఘాట్ల ఏర్పాట్ల కోసం చెరువుల కట్టల వద్ద అనువైన స్థలాలను మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.నిమజ్జనానికి వచ్చే మహిళలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,ఆడపడుచుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు సంతోషంగా,భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం ముఖ్యమని పేర్కొన్నారు.ప్రకృతిలో లభించే అందమైన పుష్పాలతో బతుకమ్మను అలంకరించి, సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,సంస్కృతికి ప్రతీక అని అన్నారు.చెరువుల వద్ద నిమజ్జన ఘాట్ల ఏర్పాట్లకు అనువైన స్థలాలను పరిశీలించి,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మంగపేట మండల ప్రజలకు,ముఖ్యంగా ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్,తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నపెల్లి రాంబాబు,చెరుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు దిద్ది లక్ష్మీ నరసయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు శానం సత్యనారాయణ,ఆక సతీష్,దుర్గం శివప్రసాద్,దుర్గం బిక్షపతి,బొంబోతుల మురళి, పూజారి సురేందర్,గ్రామ కమిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కెర రాజు,బొలుగొద్దు సందీప్,వర్కింగ్ ఇన్స్పెక్టర్ తాటి రమణకార్ తదితరులు పాల్గొన్నారు...

సంబరం మూన్నాళ్లే... గుంతలు పడ్డ దేవగిరి పట్నం రోడ్డు..!

నాణ్యత లోపం వల్లే రోడ్డు ధ్వంసం....

ములుగు. అక్టోబర్ 13(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు నుంచి దేవగిరిపట్నం మీదుగా పత్తిపల్లి వరకు నిర్మించిన రోడ్డు ఏడాదికాకముందే దెబ్బతింది. ఎక్కడికక్కడ గుంతలు పడుతుంది . దీంతో ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతలు పడిన రోడ్డుపై ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. కొత్త రోడ్డు వేశారనే సంబరం కొద్ది రోజులకే ఆవిరి కావడంతో విమర్శలు వస్తున్నాయి. అడుగున కంకర . మెటల్ వేసి సరిగా రోలింగ్ చేయకపోగా రోడ్డు గుంతలు పడిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు...



చాద మల్లయ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన తుడుందెబ్బ.. నాయకులు..

- మండల అధ్యక్షులు పూనెం ప్రశాంత్ నల్లెబోయిన లక్ష్మణ్ రావు, కబ్బాక లక్ష్మణ్ కుర్సం రమేష్ ఎట్టి సారయ్య పోదేం నాగేష్..
- వ్యక్తిగత ఆరోపణలు చేస్తే సహించేది లేదు.. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి..



మంగపేట, అక్టోబర్ 13:(సూర్యోదయ వార్త)

తుడుందెబ్బ మండల అధ్యక్షుడు.పూనెం ప్రశాంత్ ఆధ్వర్యంలో మంగపేట మండలంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) నాయకులపై చాద మల్లయ్య చేసిన వ్యాఖ్యలను తుడుందెబ్బ నాయకులు నల్లెబోయిన లక్ష్మణ్ రావు, కబ్బాక లక్ష్మణ్ పోదేం నాగేష్ కుర్సం రమేష్ తీవ్రంగా ఖండించారు. సంఘం నాయకులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేయడం సరికాదని వారు హితవు పలికారు. తనపై జరిగిన దాడి సమయంలో అక్కడ ఉన్న వ్యక్తులను పిలిపించి నలుగురు పెద్దల సమక్షములో చర్చ పెట్టి నిజ నిజాలు తెలుసుకోవాలి కానీ కానీ సంఘాలను పిలిపించి ప్రెస్ మీట్ లు పెట్టడం ఏంటి అని తుడుందెబ్బ ఖండిస్తున్నాం ఇందులో ని స్వర్థమే కనిపిస్తుంది, చాద మల్లయ్య . ఆధారాలు ఉన్నాయని పదేపదే ప్రకటనలు చేయడం సరికాదు నలుగురు పెద్ద మనుషుల మధ్య చర్చలు జరగాలి కానీ.తెగల మధ్య సంఘాల మధ్య వైర్యం ఎందుకు సృష్టిస్తున్నావు ఇలాంటి చర్యవల్ల నీకు లాభం ఏంట బాధ్యత యుతంగా నడుచుకోవాలని ప్రశ్నిస్తున్నాం. తుడుందెబ్బ నాయకులు ఎవరినీ వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని మాట్లాడలేదని, ఆదివాసీ సమాజంలో ఐక్యతను కాపాడటం, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడటమే తమ సంఘం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తమపై ఆరోపణలు వచ్చినంత మాత్రాన మౌనంగా ఉండబోమని, వాస్తవాలు తెలుసుకోకుండా సంఘం నాయకుల పేర్లను ప్రస్తావిస్తూ విమర్శలు చేయడం తగదని అన్నారు. రెండు సంఘాల మధ్య వైరాన్ని సృష్టిస్తున్నామనే ఆరోపణలను తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని, ఆదివాసీ సమాజంలో విభేదాలు పెంచే విధంగా ఎవరూ వ్యవహరించకూడదని హితవు పలికారు. సమస్య ఏదైనా ఉంటే పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, వ్యక్తిగత విమర్శలు, పరస్పర ఆరోపణలతో సమాజంలో అనవసరమైన ఉద్రిక్తతలకు తావివ్వకూడదని పేర్కొన్నారు. దాడి వెనుక ఎవరున్నారో త్వరలో ఆధారాలతో వెల్లడిస్తానని చాద మల్లయ్య చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, ఆ ఘటనకు సంబంధించిన వాస్తవాలు విచారణలో తేలాలని వారు అన్నారు. ఆదివాసీ సమాజ ఐక్యతే తమకు ముఖ్యమని, వ్యక్తిగత వివాదాలను సంఘాల మధ్య వివాదాలుగా మార్చవద్దనిలి తుడుందెబ్బ నాయకులు నల్లెబోయిన లక్ష్మణ్ రావు, కబ్బాక లక్ష్మణ్ పోదేం నాగేష్ కుర్సం రమేష్ ఎట్టి సారయ్య కొమరం నాగేశ్వరరావు దాబ్బాగట్ల భరత్ విజ్ఞప్తి చేశారు. తమ సంఘం గౌరవానికి భంగం కలిగించేలా నిరాధార ఆరోపణలు చేస్తే తగిన విధంగా స్పందిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఇరువైపుల వాదనలు తెలుసుకుని, విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చిన తర్వాతే ఒక నిర్ణయానికి రావాలని వారు కోరారు...

ములుగు జిల్లా బాలికల కబడ్డీ జట్టుకు ప్రోత్సాహం..!

- క్రీడాకారిణులకు టీషర్ట్స్ పంపిణీ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్..
- క్రీడాకారిణులకు అండగా పోరిక భద్రూ నాయక్..
- ఉచితంగా టీషర్ట్స్ బహూకరణ..
- క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహం అభినందనీయం..
- పోరిక భద్రూ నాయక్‌ను శాలువాతో సత్కరించిన భానోత్ రవిచందర్..



ములుగు, అక్టోబర్ 13:(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా బాలికల కబడ్డీ జట్టును ప్రోత్సహించే ఉద్దేశంతో ములుగు మండలం ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, పత్తిపల్లి గ్రామ ఉప సర్పంచ్ పోరిక భద్రూ నాయక్ ఉచితంగా టీషర్ట్స్ బహూకరించారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ చేతుల మీదుగా కబడ్డీ క్రీడాకారిణులకు టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భానోత్ రవిచందర్ మాట్లాడుతూ క్రీడాకారిణులను ప్రోత్సహిస్తూ పోరిక భద్రూ నాయక్ ఉచితంగా టీషర్ట్స్ అందించడం అభినందనీయమని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగిన యువతీ యువకులను ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేందుకు ఇటువంటి సహకారం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ములుగు జిల్లా బాలికల కబడ్డీ జట్టు క్రీడాకారిణులు కష్టపడి సాధన చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాబోయే క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని కోరుతూ జట్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సీతక్క క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, వారి అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని భానోత్ రవిచందర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం అందించడం ద్వారా మరింత మంది క్రీడల్లో రాణించే అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం క్రీడాకారిణులకు ఉచితంగా టీషర్ట్స్ అందించి ప్రోత్సహించిన పోరిక భద్రూ నాయక్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆత్మ కమిటీ డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్, ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పోలేపాక జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తనుగుల విజయ్ యాదవ్, గూడెపు రాకేష్, మంకిడి పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.



ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో వైభవంగా బతుకమ్మ సంబరాలు..

- ఆటపాటలతో సందడి చేసిన మహిళా నాయకులు, ఆసుపత్రి సిబ్బంది!
- సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు..
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, చింతనిప్పుల చంద్రకళ!..



ములుగు, అక్టోబర్ 13:(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ హాజరయ్యారు. ఆసుపత్రి సిబ్బందితో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ పండుగ సందడిని మరింత పెంచారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలు మహిళల్లో ఉత్సాహాన్ని నింపాయి. సంప్రదాయ పండుగల ద్వారా ఐక్యత, సోదరభావం, సాంస్కృతిక విలువలు మరింత బలపడతాయని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా రియాజ్ మీర్జా, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పిట్టల రాధిక, మున్సిపాలిటీ కౌన్సిలర్లు నల్లెల్ల స్వాతి భరత్ కుమార్, ఆలోత్ పద్మ దేవ్ సింగ్, గుగ్గిళ్ల దివ్య సుజన్, గుంటోజు పావని నిరంజన్ చారి, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



దాతల సహకారంతో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం ..

ప్రతి పేదవాడికి అండగా నిలుస్తున్న జ్వాల చారిటబుల్ ట్రస్ట్..

మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 13
(సూర్యోదయ వార్త.. ములుగు ప్రతినిధి)



– ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామంలోనిపాతూరు లో ఇండ్ల రామక్క అనే వృద్ధురాలు అనారోగ్యం తో మంగళవారం మరణించారు.వీరిది చాలా బీద కుటుంబం దహనసంస్కారాలకు కూడా డబ్బులు లేనటువంటి పరిస్థితి వీరి కుటింబికులు దాతల సహాయం కోరుగా ఈ విషయాన్ని తెలుసుకున్న జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు దాతల సహకారం తో వారి కుటుంబ సభ్యులకు 7100 రూపాయలు జ్వాలా ట్రస్ట్ సభ్యులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ ఈ విషయాన్ని జ్వాలా ట్రస్ట్ సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయగానే కొంతమంది దాతలు స్పందించినందుకు దాతలందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు అంతేకాకుండా ఆపదలో ఉన్నవారికి మనవంతు సహాయం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో నిమ్మల నరేష్ , వేల్పుల శేఖర్ , గంగుల చంటి .,గోలి నరేష్ , సాంబయ్య బూర సాయి పాల్గొన్నారులి

సుజాత నగర్ ప్రెస్ క్లబ్ గది ఏర్పాటు కోసం మేయర్ కి వినతి పత్రం అందజేసిన క్లబ్ అధ్యక్షులు చల్లగుండ్ల నరేష్ కుమార్

సానుకూలంగా స్పందించిన మేయర్ గణేష్



సుజాత నగర్ సూర్యోదయ వార్త అక్టోబర్ 13:

సుజాత నగర్ ప్రెస్ క్లబ్ కోసం గది కేటాయించాలని కోరుతూ మంగళవారం కొత్తగూడెం లో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ కు సుజాత నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చల్లగుండ్ల నరేష్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రావు, ప్రసాద్,కమిటీ సభ్యులు అందజేశారు. మూడ్ గణేష్ మాట్లాడుతూ సానుకూలంగా స్పందించి, ప్రెస్ ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తా అన్నారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి రహీం, కన్వినర్ ఉబ్బనపల్లి ప్రసాద్, ప్రచార కార్యదర్శి కత్తి బాలకృష్ణ, గౌరవ సలహా దారులు పాల్గొన మరియు కమిటీ సభ్యులు అజ్జు, వెంకటేష్, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో ఎండ తీవ్రత..

రైతులు వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు..



ఏటూరు నాగారం. ములుగు జిల్లా. అక్టోబర్ 13 సూర్యోదయ వార్త.)

ఏటూరునాగారం ఏజెన్సీలో ఎండ తీవ్రతతో రైతులు వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్నారు. వర్షాలు లేక చెరువుల్లో నీరు తగ్గిపోవడంతో పంటలకు నీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పత్తి. మిర్చి . పొలాల్లో పనిచేస్తున్న కూలీలు ఎండవేడికి తట్టుకోలేక తలపై పేపర్ అట్టలతో తయారుచేసిన టోపీలు ధరించి పనులు చేస్తున్న దృశ్యాలను పలువురు చిత్రీకరించారు....

సుదీర్ఘకాల విద్యుత్ లైన్ల సమస్యకు పరిష్కారం..

- మంత్రి సీతక్క చొరవతో రూ.3 కోట్ల నిధులు మంజూరు..
- ములుగు ప్రజల భద్రతకు పెద్దపీట..
- మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు..





ఏటూరునాగారం అక్టోబర్ 13: (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి.)

ములుగు నియోజకవర్గ ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న విద్యుత్ లైన్ల సమస్య పరిష్కారానికి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకోవడం అభినందనీయమని ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు అన్నారు. నివాస ప్రాంతాల మీదుగా వెళ్తున్న విద్యుత్ లైన్లను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్ల నిధులు మంజూరు చేస్తూ విద్యుత్ శాఖ ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ లైన్ల మార్పునకు నిధులు మంజూరు చేయించాలని కృషి చేసిన మంత్రి సీతక్కకు, ఆమె విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు ములుగు జిల్లా ప్రజల తరఫున చిటమట రఘు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో విద్యుత్ లైన్ల మార్పు పనులు పూర్తయితే ప్రజలకు భద్రత పెరగడంతో పాటు, దీర్ఘకాలంగా ఎదురవుతున్న ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలియజేశారు...

కష్టకాలంలో బాధిత కుటుంబానికి భరోసా..!

- మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు..
- పెద్దకర్మకు 50 కేజీల బియ్యం, రూ.6 వేల ఆర్థిక సాయం అందజేత.



కన్నాయిగూడెం, ములుగు జిల్లా అక్టోబర్ 13: (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి.)

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతగూడెం గ్రామానికి చెందిన సునార్కని ఇస్తారి (70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుమారుడు, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సునార్కని రాంబాబుకు పెద్దకర్మ ఖర్చుల నిమిత్తం 50 కేజీల బియ్యంతో పాటు రూ.6,000 నగదును అందజేశారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎలాంటి కష్టాలు ఎదురైనా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ జాడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ అప్పర్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, జిల్లా కార్యదర్శి బొల్లె భాస్కర్, మండల కోఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేర్ప పగిడయ్య, మాజీ ఉపసర్పంచ్ జంగా కృష్ణ, సర్పంచ్ పోడెం నర్సింహారావు, కాంగ్రెస్ నాయకులు ఆలం రాంబాబు, పిరీల ప్రేమ్, గోస్కుల నర్సింహా, లాలయ్య, భద్రయ్య, యూత్ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

- ఆది సేవా కేంద్రాన్ని సందర్శించిన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో.. సేవలపై ఆరా!

గిరిజనులకు ప్రభుత్వ సేవలు సులభంగా అందించాలి..



వాజేడు, ములుగు జిల్లా అక్టోబర్ 13: (సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా వాజేడు మండలంలోని ఆది సేవా (అస్క్) కేంద్రాన్ని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని కార్యాలయ నిర్వహణ, సిబ్బంది విధులు, ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సేవలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్రానికి వచ్చిన ప్రజలతో పీఓ నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. గిరిజన ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ ప్రభుత్వ సేవలు సులభంగా అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వారికి అవసరమైన సేవలు ఒకే కేంద్రం ద్వారా అందేలా ఆది సేవా కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. గిరిజన ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై కేంద్రం పనితీరును పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేస్తూ, కేంద్రానికి వచ్చే వారి అవసరాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు...



గోళికల వల్లనే కుచ్చు ముడత వచ్చింది..!

- గోళికల మందే కారణమంటున్న రైతు..
- ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారులు తనిఖీలు చేపట్టాలి..
- తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న రైతులు.
- ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు...





వాజేడు ములుగు జిల్లా అక్టోబర్ 13(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వాజేడు మండలం కొరకల్ గ్రామంలో ఓ మిర్చి రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. గ్రామానికి చెందిన రైతు ఐదున్నర ఎకరాల్లో (5.50 ఎకరాలు) మల్చింగ్ పద్ధతిలో మిర్చి సాగు చేపట్టాడు. మొక్కలు నాటి 40 రోజులు అవుతోంది.మొక్కలు నాటిన 15 రోజులకు మొదలు తొలిచే పురుగు నివారణ కోసం కొరకల్ గ్రామంలోని ఓ ఎరువుల దుకాణంలో గోళికల మందు కొనుగోలు చేసి మొక్కలకు వేశాడు. గోళికలు వేసిన కొద్ది రోజులకే పంటకు కుచ్చు ముడత (ముడత తెగులు) సోకింది.గోళికల మందు వాడటం వల్లనే తన 5.50 ఎకరాల మిర్చి పంటకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వ్యవసాయ అధికారులు తన పొలాన్ని పరిశీలించి న్యాయం చేయాలని కోరుతున్నాడు...



చెరుపెల్లి, కమలాపురం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీల ఏకగ్రీవ ఎన్నిక..

ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బసారీకారి హరికృష్ణ

మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 13(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా మంగపేట మనడలంలోని చెరుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దిడ్డి లక్ష్మి నర్సయ్య ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బసారీకని హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంపెల్లి వీరస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మైప లాలయ్య, పల్లికొండ యాదగిరి హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతనంగా ఎన్నికైన కమిటీలు గ్రామాలలోని లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ, ఎస్ సి ల సమస్య లపై, సంక్షేమం, అభివృద్ధి పై నిరంతరం పనిచేయాలని తెలియజేశారు.చెరుపల్లి నూతన ఎస్సీ సెల్ గ్రామ కమిటీ.అధ్యక్షులు : యెంపెల్లి లాలయ్య.ఉపాధ్యక్షులు.బత్తుల అరవింద్. యెంపెల్లి కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి :బేత శ్రీను.కార్యదర్శులు:.తడికల విజయ్ యెంపెల్లి నరేష్ యెంపెల్లరవియెంపెల్లి తేజ తూర్పాటి హనుమంత్ .ఎదురుగట్ల సంతోష్ .యెంపెల్లి అరవింద్ కార్యవర్గ సభ్యులు .గంపల శ్రీను చెట్టుపెల్లి రమేష్ మర్రి దేవందర్ల్ .యెంపెల్లి రంజిత్ యెంపెల్లి నరేందర్.,కమలాపురం నూతన ంఎ సెల్ గ్రామ కమిటీ.అధ్యక్షులు: దాసరి బుజ్జి ఉపాధ్యక్షులు .బొర్ర మహేష్యాసం నాగరాజు.ప్రధానకార్యదర్శి :వంకాయల భరత్ ప్రచార కార్యదర్శి : తొగారి అరుణ్ కార్యదర్శులు .దాసరి మోహన్ .గాజర్ల అశోక్కార్యవర్గ సభ్యులు:.గాజర్ల సందీప్ .గోలి నరేష్.యాసం రాకేష్ గద్దాలా ప్రశాంత్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంగపేట మండలం అధ్యక్షులు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు,భద్రాచలం టెంపుల్ డైరెక్టర్ పూజారి సురేందర్ బాబు,మల్లూరు టెంపుల్ డైరెక్టర్ బోడ బొర్రయ్య,మంగపేట మండలం మీడియా ఇంచార్జీ బసరికారి నాగార్జున,యూత్ కాంగ్రెస్ మంగపేట మండలం ప్రధాన కార్యదర్శి చెట్టుపెల్లి ముకుందం,చెరుపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యెంపెల్లి సతీష్,ప్రధాన కార్యదర్శి పొనగంటి అర్జున్,కమలాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి బుజ్జి,గాజర్ల రాజు,గోలి విజయశేఖర్,మేడిపల్లి శశి,తిమ్మంపేట గ్రామ నాయకులు,అల్లే శ్రీను,బోడ రామచంద్రం,దుర్గం బిక్షపతి,దుర్గం శివప్రసాద్,తదితరులు పాల్గొన్నారు...





లక్ష్మీదేవిపల్లి మండలంలో సెంట్రల్ లైటింగ్ పనులు వేగవంతం

తొలి విడతలో శ్రీనగర్ కాలనీ ముర్రేడు బ్రిడ్జిపై పనులు పూర్తి

లక్ష్మీదేవిపల్లి (తెలంగాణ వాణి)

స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచనల మేరకు లక్ష్మీదేవిపల్లి మండలంలో సెంట్రల్ లైటింగ్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ప్రజలకు మెరుగైన వెలుతురు సదుపాయం కల్పించడంతో పాటు రాత్రివేళల్లో రాకపోకలు సురక్షితంగా సాగేందుకు ఈ పనులను దశలవారీగా చేపడుతున్నారు. తొలి విడతలో శ్రీనగర్ కాలనీ ముర్రేడు బ్రిడ్జిపై లైటింగ్ పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం సంజయ్‌నగర్ ప్రాంతంలో పనులు కొనసాగుతుండగా, లక్ష్మీదేవిపల్లి, ప్రశాంత్‌నగర్ ప్రాంతాల్లోనూ త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. స్థానిక సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శులతో పాటు ఎంపీఓ, ఎంపీడీఓల సమన్వయంతో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయి. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేస్తున్నారు. సెంట్రల్ లైటింగ్ అందుబాటులోకి వస్తే ఆయా ప్రాంతాల్లో రాత్రివేళల్లో ప్రయాణించే ప్రజలకు మరింత సౌకర్యం కలగనుంది. లక్ష్మీదేవిపల్లి ఎంపిడిఓ సుస్మిత సెంట్రల్ లైటింగ్ పనులను పర్యవేక్షించారు



ఖమ్మం న్యూ బస్టాండ్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఖమ్మం నగరంలోని న్యూ బస్టాండ్ ఎదురుగా గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. అక్టోబర్ 11న ఉదయం సుమారు 7 గంటల సమయంలో న్యూ బస్టాండ్ ఎదురుగా ఉన్న బాజీ హోటల్ పక్కన ఓ వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడి వయస్సు సుమారు 40 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఎత్తు సుమారు 5.5 అడుగులు ఉంటుందని తెలిపారు. మృతుడు బట్టతలతో, నలుపు వర్ణం కలిగి ఉన్నట్లు వెల్లడించారు. మృతుడి పేరు, చిరునామా, ఇతర వివరాలు ఇప్పటివరకు తెలియరాలేదు.అతడు ఎక్కడి నుంచి వచ్చాడు, ఏ పరిస్థితుల్లో మృతి చెందాడనే విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. మృతదేహాన్ని గుర్తింపు, తదుపరి వైద్యపరమైన చర్యల నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)కు తరలించి భద్రపరిచారు. మృతుడి గుర్తింపునకు సంబంధించిన సమాచారం సేకరించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసినవారు లేదా అతడిని గుర్తుపట్టినవారు వెంటనే ఖమ్మం టూ సంప్రదించాలని పోలీసులు కోరారు.



దసరా సెలవులు... బొగత జలపాతంలో ఈతలు..

వాజేడు. ములుగు జిల్లా. అక్టోబర్ 13(సూర్యోదయ వార్త)

దసరా సెలవులు నేపథ్యంలో ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి గ్రామ సమీపంలో ఉన్న బొగత జలపాతానికి పర్యాటకులు తరలి వస్తున్నారు. జలపాతంలో నీటి ప్రవాహం తగ్గినప్పటి కీ సమీపంలోనే స్విమ్మింగ్ పూల్ లో ఈత కొడుతూ కేరింతలు పెడుతున్నారు. కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆహ్లాదంగా గడుపుతున్నారు. దసరా సెలవులు సందర్భంగా పకృతి అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు..

హైదరాబాద్--మియోషి మధ్య సిస్టర్ సిటీ బంధం పునరుద్ధరణ

హైదరాబాద్, జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌కు చెందిన మియోషి నగరాల మధ్య రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న సిస్టర్ సిటీ (సోదర నగరాల) బంధం మరింత బలోపేతమైంది. ఈ రెండు నగరాల మధ్య 2006 జూలై 27న కుదిరిన ఒప్పందానికి 20 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో భాగస్వామ్యాన్ని పునరుద్ధరిస్తూ మంగళవారం (అక్టోబర్ 13) మరో కీలక ఒప్పందం కుదిరింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా (హెచ్ఎంఏ) పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్లు సంయుక్తంగా జపాన్‌లోని మియోషి నగరంతో సిస్టర్ సిటీ అనుబంధ పునరుద్ధరణ ప్రకటనపై సంతకాలు చేశాయి. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల ప్రత్యేక అధికారి జయేశ్ రంజన్, మియోషి నగర మేయర్ సతోషి ఫుకుఓకా ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...



డ్యాన్స్ షో ఆఫర్ వస్తే అనుపమ పరమేశ్వరన్ షాకయ్యిందట.. ఎందుకో తెలుసా.. ?

రింగురింగుల జుట్టుతో కుర్రకారు మనసులో చెరగని ముద్రవేసుకుంది కేరళ చిన్నది అనుపమ పరమేశ్వరన్. మలయాళంతోపాటు తెలుగు, తమిళ భాషల్లో స్టార్ యాక్టర్లతో కలిసి నటిస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఈ బ్యూటీని ఒక ఆఫర్ సర్‌ప్రైజ్ చేసిందట. ఇంతకీ ఏ సినిమానో అనుకుంటున్నారా..? కాదండి.. అనుపమకు ఓ పాపులర్ డ్యాన్స్ రియాలిటీ షో నుంచి ఆఫర్ వచ్చింది. తెలుగు రియాలిటీ డ్యాన్స్ షో 'ఢీ' నయా సీజన్‌కు జడ్జిగా చేయాలని ఆఫర్ రావడంతో షాకయ్యానని చెప్పింది అనుపమ. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో అనుపమ మాట్లాడుతూ.. సినిమాలకు అతీతంగా కొత్త అవకాశాలను అన్వేషించడం తనకు ఇష్టమని చెప్పింది. సినిమాలో తన మార్క్ చూపించిన తర్వాత షార్ట్ ఫిల్మ్, మ్యూజిక్ వీడియోల్లో నటించే అవకాశాలు వచ్చాయని... ఢీ షోకు జడ్జిగా చేయాలనే ఆఫర్ వస్తుందని తానెప్పుడు ఊహించలేదని, డిఫరెంట్ ఫార్మాట్లలో ప్రయోగాలు చేయడాన్ని ఎంజాయ్ చేయడం వల్ల తాను షో చేసేందుకు ఒప్పుకున్నానని చెప్పుకొచ్చింది. ఎప్పుడైనా కొంతగా ప్రయత్నించే ఆసక్తికరమైన అవకాశాలు వస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానంది అనుపమ. డ్యాన్స్ షోకు జడ్జిగా చేయాలని అనుపమ నిర్ణయించుకోవడం కొత్త అనుభవాలను ఆవిష్కరించుకోవాలనే తన తపనను ప్రతిబింబిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి డ్యాన్స్ రియాలిటీ షోకు జడ్జిగా ప్రేక్షకుల దగ్గర అనుపమ ఎలాంటి మార్కులు కొట్టేస్తుందనేది చూడాలి.



'మండాడి' తర్వాత సుహాస్ కొత్త సినిమా ఇదే

మండాడితో మంచి విజయాన్ని అందుకున్న సుహాస్ మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. సుహాస్ ప్రధాన పాత్రలో, రాజేంద్ర బాల దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది. సంజనా కృష్ణమూర్తి కథానాయిక. కార్తికేయన్ సంతానం, వార్తికా జైన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టైటిల్‌ని 'హైడ్ అండ్ సిల్క్'గా ఖరారు చేసింది చిత్రబృందం. ఈ మేరకు సోషల్ మీడియాలో టైటిల్ ప్రోమోను విడుదల చేసింది. సుహాస్-సంజన ప్రేమ చిగురించిందని తెలుపుతూ.. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో అందరినీ ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో సుహాస్ సరసన సంజన కృష్ణమూర్తి హీరోయిన్‌గా నటిస్తున్నారు. తనికెళ్ల భరణి, నందు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాతోనే రాజేంద్ర బాల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, తమిళ భాషల్లో త్వరలోనే విడుదల కానుంది.

ట్వీట్‌తో క్లారిటీ

అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో 'రాకా' చేస్తున్నాడు. దీని తర్వాత లెక్క ప్రకారం లోకేశ్ కనగరాజ్‌తో కలిసి మూవీ చేయాలి. చాన్నాళ్ల క్రితమే ఈ ప్రాజెక్ట్ గురించి ప్రకటన వచ్చింది. అనౌన్స్‌మెంట్ వీడియోని కూడా రిలీజ్ చేశారు. అప్పటినుంచి టీమ్ సైలెంట్ అయిపోయేసరికి మూవీ ఆగిపోయిందని పుకార్లు షికారు చేశాయి. గత కొన్నిరోజుల నుంచి ఈ వార్తలు తెగ వైరల్ అయ్యాయి. దీంతో అంతా ఇది నిజమేనేమో అనుకుంటున్నారు. ఇలాంటి టైంలో ఒక్క ఫొటోతో లోకేశ్ క్లారిటీ ఇచ్చేశాడు. 'ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ త్వరలోనే' అని ట్వీట్ చేసిన దర్శకుడు లోకేశ్ కనగరాజ్.. బన్నీతో కలిసి మాట్లాడుతున్న లేటెస్ట్ ఫొటోని పోస్ట్ చేశాడు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై వార్తలన్నీ రూమర్స్ అని తేలిపోయాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. అనిరుధ్ సంగీతమందిస్తున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి షూటింగ్ మొదలయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇతర వివరాలు ఏంటనేది టీమ్ నుంచి ప్రకటన రావాల్సి ఉంది.



మైత్రీ ఇన్ లవ్.. హీరోయిన్‌గా సడన్ సర్‌ప్రైజ్

ఒకప్పుడు హీరోగా ఎన్నో సినిమాలు చేసి ప్రస్తుతం సహాయ నటుడు, విలన్ పాత్రలు చేస్తున్న శ్రీకాంత్.. తన వారసుల్ని ఒక్కొక్కరిగా ఇండస్ట్రీలోకి తీసుకొస్తున్నాడు. ఇప్పటికే కొడుకు రోషన్.. హీరోగా మూడు మూవీస్ చేశాడు. 'ఏమో ఏమో ఇది' అని ఓ చిత్రం చేస్తున్నాడు. మరోవైపు శ్రీకాంత్ కూతురు మేధ కూడా హీరోయిన్ అయిపోయింది. ఈ మేరకు ప్రకటన చేశారు.మైత్రీ మూవీస్ నిర్మాణ సంస్థ తీస్తున్న ఓ ప్రేమకథా సినిమాతో మేధా.. హీరోయిన్‌గా పరిచయమవుతోంది. జై జాస్తి అనే కుర్రాడు హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇతడు గతంలో 'రాజమండ్రి రోజ్ మిల్క్' అనే మూవీ చేశాడు గానీ అది రిలీజ్ కాలేదు. ఇప్పుడు వీళ్లిద్దరూ రొమాంటిక్‌గా ఉన్న ఓ పోస్టర్ రిలీజ్ చేసి త్వరలో ఇతర వివరాలు వెల్లడించనున్నట్లు చెప్పారు. '30 వెడ్స్ 21' అనే యూట్యూబ్ సిరీస్ తీసిన పృథ్వీ వానం ఈ సినిమాకు దర్శకుడు కాగా 'ఆంధ్రా కింగ్ తాలుకా' మూవీ తీసిన దర్శకుడు మహేశ్ బాబు.. ఈ చిత్రానికి స్టోరీ అందించాడు. శ్రీకాంత్ ఫ్యామిలీలో శ్రీకాంత్ హీరో కాగా ఇతడి భార్య ఊహ కూడా గతంలో హీరోయిన్‌గా చేసింది. ఇప్పుడు వారసుల్ని కూడా ఈ జంట.. ఇండస్ట్రీలోకి తీసుకొస్తున్నారు.



సర్దార్ డైరెక్టర్‌తో యశ్ సినిమా.. క్రేజీ టాక్ నిజమయ్యేనా..?

కార్తీ హీరోగా నటించిన సర్దార్ సినిమాతో మంచి హిట్ అందుకున్నాడు కోలీవుడ్ డైరెక్టర్ పీఎస్ మిత్రన్. అయితే భారీ అంచనాల మధ్య వచ్చిన సీక్వెల్ ప్రాజెక్ట్ సర్దార్ 2 మాత్రం బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. తాజాగా ఈ తమిళ దర్శకుడికి సంబంధించిన క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. పీఎస్ మిత్రన్ ఇండియానా జోన్స్ ప్రాంచైజీ స్ఫూర్తిగా ఓ ఎక్సయిటింగ్ అడ్వెంచరస్ ఫిల్మ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడట. ఇందులో కన్నడ స్టార్ యాక్టర్ యశ్ హీరోగా కనిపించబోతున్నాడట. తాజా టాక్ ప్రకారం పీఎస్ మిత్రన్ యశ్ కథ వినిపించగా.. సినిమా ఐడియా యశ్‌కు బాగా నచ్చిందని ఇన్‌సైడ్ టాక్. ఇందులో యశ్ చాలా కొత్త గెటప్‌లో కనిపించబోతున్నాడట. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఈ ఇద్దరి కాంబో సెట్స్‌పైకి వెళ్లడం పక్కా అని తెలుస్తోందగా.. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యశ్ ప్రస్తుతం నితేశ్ తివారి తెరకెక్కిస్తున్న రామాయణ సినిమాలో నటిస్తున్నాడు. ఇందులో రావణుడిగా కనిపించబోతున్నాడు యశ్. దీంతోపాటు యశ్ ప్రస్తుతమున్న ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ పూర్తి చేసిన తర్వాత పీఎస్ మిత్రన్ ప్రాజెక్టు ముందుకు కదలనుందనే చర్చ నడుస్తోంది. మరి యశ్-పీఎస్ మిత్రన్ కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పైకి రావాలంటే ఎన్నాళ్లు వేచి ఉండాలో మరి.

